

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం,17 ఆగస్టు 2025

8 పేజీలు


## అనూహ్యంగా

# పెరిగిన గోదావరి

### స్పిల్ వే నుండి విడుదలవుతున్న వరద జలాలు





**పోలవరం,మేజర్‌న్యూస్ :** అనూహ్యంగా పెరిగిన గోదావరి నీటిమట్టం పోలవరం నుండి 4,03,425 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు.భద్రాచలం వద్ద 29.40 అడుగులకు చేరుకున్న నీటిమట్టం అల్పపీడన ప్రభావంతో రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది.

శనివారం నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 29.40 అడుగులకు చేరుకుంది. వర్షాల ప్రభావంతో గోదావరి ఉపనదులు కడెం మంజీర హరిద్ర ఇంద్రావతి మానేరు ప్రాణహిత కిన్నెరసాని శబరి సీలేరు నదుల నుండి మార్గమధ్యంలో కొండవాగుల నుండి గోదావరిలోకి వస్తున్న జలాలతో గోదావరి నీటిమట్టం గత రెండు రోజులుగా క్రమక్రమంగా పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న 4,03,425 క్యూసెక్కుల వరద జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు.

ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 29.500మీటర్లు దిగువన 20.120 మీటర్లు నమోదయినట్లు ఇఇ శ్రీనివాసరావు తెలిపారు. ధవళేశ్వరం వద్ద 13.99 మీటర్లు నీటిమట్టం నమోదయినట్లు ఇఇవై కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.

# బడుగుల పోరాట యోధుడు

## సర్ధార్ గౌతు లచ్చన్న..

### - నివాళులర్పించిన మంత్రి కొలుసు పార్ధసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీనవర్గాల కోసం అనేక పోరాటాలు, త్యాగాలు. రైతు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న, అని రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు.గౌతు లచ్చన్న వంటి మహనీయులసేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా నూజివీడు పట్టణం ఆర్,టి,సి. బస్టాండు సెంటర్లో గల విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్ధార్అనే కితాబు పొందిన రెండోవ వ్యక్తి గౌతు లచ్చన్న అని గుర్తు చేశారు. గౌతు లచ్చన్న చేసిన సేవలు పోరాటాలు, కార్యదక్షతకు, ప్రజలు ఇచ్చిన కితాబు సర్ధార్ అని తెలిపారు. నేతాజీ, ధర్మతేజ, వంటి జాతీయ నాయకులతో పనిచేశారు. అనేక స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొని ఎన్నో సార్లు జైలు జీవితం గడిపారన్నారు.చిన్నరాష్ట్రాల ఏర్పాటును స్వాగతించిన నాయకుడని అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో అత్యవసర పరిస్థితిలో స్వేచ్ఛకోసం పోరాడిన లచ్చన్న అని తెలిపారు.

ఇండియన్ నేషనల్ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారన్నారు. స్వాతంత్ర పోరాట ఉద్యమంలో తనదైన ముద్రవేసారన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని అభివర్ణించారు.

## గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం



### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదవడం నాగరాణి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. ఆయన పేద కుటుంబంలో జన్మించి జీవితాంతం అంటరానితనం నిర్మూలనకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి అన్నారు. సర్దార్ వల్లభాయి పటేల్ తరువాత సర్దార్ అనే పిలవబడే ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న

- తరువాయి 2లో..

## మంత్రి నారా లోకేష్‌తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ

### - యువనేత దృష్టికి సమస్యలు
### - నిధులు మంజూరు చేయాలని వినతి



**అమరావతి/ ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఎంపి పుట్టా మహేష్ కుమార్ శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలో ఆయన నివాసంలో కలిశారు.ఏలూరుపార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలుపైచర్చించి మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందించారు.వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, నూజివీడు ఐఐఐటికి రూ. 12.17 కోట్లు,ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ:12.60 కోట్లు, ఏలూరులోని జిల్లా గ్రంధాలయ సంస్థకు కొత్త భవనం నిర్మాణం కోసం రూ:3 కోట్లు మంజూరు చేయవలసిందిగా ఎంపీ కోరారు. అంతేగా కుండా, వెనుకబడ్డ గిరిజన ప్రాంతం కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఒక ఫైర్ స్టేషన్ కూడా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన

- తరువాయి 2లో..

## సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా కె.వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, వంటి ఎందరో నాయకులతో కలిసి సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో పాల్గొని, జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలు ఆయనకు సర్దార్ బిరుదునిచ్చారన్నారు.తన 21వ ఏట గాంధీజీ పిలుపుమేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారని, మహాత్మాగాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమం, తదితర ఉద్యమాలలో గాంధీజీతో కలిసి నడిచారన్నారు.బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గౌతు లచ్చన్న అని కలెక్టర్

- తరువాయి 2లో..

# పాలకొల్లు రూరల్ పంచాయితీలో 50 మీటర్ల జాతీయ జండా ఆవిష్కరణ





**పాలకొల్లు, మేజర్ న్యూస్** పాలకొల్లు రూరల్ పంచాయితీలో 50 మీటర్ల తిరంగ జాతీయ జండా ఎగురవేసి,అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు,

ఈసందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పాముల రజనీ కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ప్రతి ఫలము ఈ79వ స్వాతంత్ర దినోత్సవం అన్నారు,పాలకొల్లు తహసిల్దార్ దుర్గా కిషోర్,రూరల్ సీఐ శ్రీనివాస్ ,పాలకొల్లు ఏ.యం.సి చైర్మన్ కోడి విజయభాస్కర్ పాల్గొని వందన సమర్పణ చేశారు,ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు,పంచాయితీ కార్యదర్శి సిహెచ్,సత్యనారాయణ,ఎలక్ట్రికల్ డి ఈ, మాజీ సర్పంచ్ దొడ్డ ఏడుకొండలు, బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్ది అంబటి శేషగిరి, జక్కంపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

# గౌతు లచ్చన్నకు ఘన నివాళులు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన గౌతు లచ్చన్న జన్మదినోత్సవ వేడుక సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ నివాళులర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో పద్మశ్రీ మాట్లాడిన చైర్‌పర్సన్, గౌతు లచ్చన్న రాష్ట్ర రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మహనీయులు అని పేర్కొన్నారు. ఆయన సాధారణ కుటుంబం నుండి ఎదిగి,స్వాతంత్ర్య సమరయోధుడిగా, రైతు,కూలీలకు మద్దతుదారుడిగా, పేదల పక్షపాతిగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.జిల్లా పరిషత్ సిబ్బంది అందరూ గౌతు లచ్చన్న ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ప్రజల కోసం మరింత సమర్పణతో పనిచేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.

# నిత్య అన్నదానానికి 3 టన్నుల కూరగాయలు బహుకరణ





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్టుకు నూజివీడు వాస్తవ్యులు నక్కా సత్యనారాయణ వేర్వేరు రకాల 3 టన్నుల కూరగాయలు కానుకగా సమర్పించారు.వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేయించి స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.అన్నదాన పరిసరాలను పర్యవేక్షించిన్న ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి అన్నప్రసాదం రుచి నాణ్యతను భక్తులను అడిగి తెలుసుకున్నారు.

# అల్లూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి తొలి వార్షికోత్సవ వేడుకలు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణుమాధవుడు లోకానికి గురువు గీతను బోధించి లోకములో ప్రతి ఒక్కరికి గీతను బోధించి లోకంలో ప్రతి ఒక్కరికి మార్గం చూపారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ , సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ , బొమ్మినంపాడు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు , గ్రామస్తులు , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 6 మద్యం సీసాల స్వాధీనం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు టౌన్‌లో పి శ్రీనివాస్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

# గో సంరక్షణ సమితిలో కృష్ణాష్టమి వేడుకలు




ఏలూరు, మేజర్ న్యూస్ : కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక గోసమరక్షణ సమితి ప్రాంగణంలో జరిగిన చిన్నారుల రాధా-కృష్ణుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ,నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్,ఎస్ ఎం ఆర్ పెదబాబు పాల్గొన్నారు. మేయర్ మనవరాలు,మనవడు కూడా పాల్గొనడం గమనార్హం.

## గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం

మొదటిపేజి తరువాయి

అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా బడుగు బలహీన వర్గాల రైతు కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను సాగించారని అన్నారు. రాజకీయ జీవితంలో మంత్రిగా పనిచేసి అందించిన సేవలు ప్రజల హృదయాలలో స్థిర స్థాయికి నిలిచి ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరం, రాజకీయంలో కీలకంగా వ్యవహరించిన గౌతు లచ్చన్న జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, వసతి గృహాల అధికారులు సి.హెచ్ మోహనరావు, కె.శ్రీనివాస్, గీత, జయంతి, రాజేశ్వరి, జి.ప్రసాద్, కె.సాగర్, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ

మొదటిపేజి తరువాయి

మంత్రి నారా లోకేష్‌ను ఎంపీ కోరారు. వీటితోపాటు మరికొన్ని అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో సిఆర్ఎంఎఫ్ నిధుల విడుదలలో ఆలస్యం,పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, కోకో రైతుల సమస్య,సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి కొల్లేరు రిపోర్ట్ అందించటం, పెండింగ్‌లో ఉన్న సత్యసాయి (సిపిడబ్ల్యూఎస్) స్కీమ్ వర్కర్ల జీతాలు, వంటి మరికొన్ని విషయాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి నారా లోకేష్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు బహుకరించారు. విషయాలను వివరంగా అడిగి తెలుసుకున్న మంత్రి నారాలోకేష్ సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరలో అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.

## సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయం


మొదటిపేజి తరువాయి

చెప్పారు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, కలెక్టోరేట్ ఏ ఓ నాంచారయ్య, సూపరింటెండెంట్ చల్లన్న దొర , వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, చిట్టిబాబు,వసతిగృహ సంక్షేమ అధికారులు,ప్రభుతులు పాల్గొన్నారు.

# నేడే శృంగవృక్షంలో వైద్య శిబిరం

**పాలకోడేరు, మేజర్ న్యూస్:** శృంగవృక్షం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఆదివారం ఉచిత వేరికోస్ వీన్స్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా, సెక్రటరీ సోము సాయి రామ కృష్ణ తెలిపారు.ఈ శిబిరం నందు ఉబ్బి మెలికలు తిరిగిన నరాలు, సాలె పురుగు లాంటి నారాలు, పాదం వేళ్ళలో గ్యాంగ్రిన్ రావడం,కాళ్ళల్లో, పాదాల్లో నలుపు రావడం, ఉబ్బిన నరాలు,సుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్ళ పై పుండ్లు, వేళ్ళు నల్లబడటం, బోదకాలు చికిత్స, ఆకస్మికంగా తగ్గిన రక్త ప్రసరణను పునరుద్దరించుట,కిడ్నీ రోగుల డయాలసిస్ ఏవీ ఫిస్టులా, కెరోటిడ్ డిసీజ్, వాస్కులర్ మాల్ ఫార్మేషన్స్ కు చికిత్స,ప్రమాదాల్లో గాయపడిన రక్తనాళాలకు చికిత్స లకు ఉచితంగా వైద్యం చేస్తారని తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు 5 వేల రూపాయల విలువ గల కలర్ డాప్లర్ అల్ట్రా సౌండ్ పరీక్షలు, కన్సల్టేషన్ ఉచితంగా చేస్తారని ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాజా కోరారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరాన్ని నిర్వహిస్తారని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఆసియన్ వాస్కులర్ హాస్పిటల్ వారు ఈ శిబిరం నందు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

## సొసైటీ చైర్మన్ బాలాజీని సత్కరించిన రెడ్డి అప్పల నాయుడు



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని రెండో అతిపెద్ద పంచాయతీ అయిన తడికలపూడి విశాల సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్‌గా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన తూతా బాలాజీ కుమార్ (బాలు)ని కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు

# 15 సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తున్న కనీస విలువ కరువు

## – టిడిపిలో ఆరుగురి ఏకపక్ష నిర్ణయాలతో పార్టీకి నష్టం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం దండగర్ర గ్రామానికి చెందిన సర్పంచ్,టిడిపి నాయకులు పిల్ల రాంబాబు తనకు అవమానం జరిగిందంటూ, తనకంటూ విలువనివ్వడం లేదంటూ ఒక వీడియో మీడియాకు రిలీజ్ చేశారు. కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తూ, సీనియర్లైన మాకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదంటూ వాపోయారు. ఆరుగొలను సొసైటీ అధ్యక్ష, డైరెక్టర్ల పదవుల విషయంలో కూడా దండగర్ర గ్రామానికి సంబంధించి ఏ విధమైన సంప్రదింపులు లేకుండానే వారు నిర్ణయాలు తీసుకున్నారని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు. 2021 కాలంలో దండగర్లలో ఎన్టీఆర్ విగ్రహవిష్కరణ రోజున తమపై కేసులు పెట్టినప్పటికిని పార్టీ కోసం భరించామని, కూటమి అధికారం వచ్చిన తర్వాత శాసనసభ్యులు సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ వారే తమకు కనీస మర్యాద ఇవ్వకుండా ప్రవర్తిస్తున్నారని సర్పంచ్ రాంబాబు తెలియజేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం మొత్తం ఆ ఆరుగురు నాయకుల కనుసన్నలలోనే నడుస్తుందని ఇదే కొనసాగితే రానున్న కాలంలో పార్టీలో విభేదాలు పెరుగుతాయని అందర్నీ కలుపుకుపోయే అధినేత కావాలని కార్యకర్తల కోరుకుంటున్నారన్నారు.

## వ్యవసాయ కూలీలతో ప్రభుత్వ విప్ నాయకర్ మాట మంతి



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్ వ్యవసాయ కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. శనివారం మండలం లోని చిట్టవరం గ్రామంలో ఒక కార్య క్రమానికి వెళ్లి వస్తూ నాట్లు వేస్తున్న మహిళలను దగ్గరకు వెళ్లి యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నారు.వారి సమస్యలు, అవసరాల గురించి తెలుసుకుని, రైతాంగానికి ప్రభుత్వం అందించే సాయం పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేసారు.ఎమ్మెల్యే రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తానని భరోసా ఇస్తూ, క్షేత్ర స్థాయిలో ప్రజలతో తరచూ మమేకం అవుతూ ఉండడం కొనసాగుతుందని తెలిపారు.

## సొసైటీ చైర్మన్‌ను అభినందించిన బీసీ సంఘం నేతలు



నరసాపురం, మేజర్ న్యూస్: నరసాపురం సహకారసంఘం చైర్మన్‌గా నియమితులైనఅధికారి ఆనంతరామరావును బీసీ సంఘం నేతలు అభినందించారు. శనివారం బీసీ సెల్ అధ్యక్షులు పెంద్ర శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొప్పాడి సత్యనారాయణ, కార్యదర్శి దేశెట్టి సత్యనారా యణ,వంపిన సత్యనారా యణ,వెలగని రామకృష్ణ, కె యస్ యన్ మూర్తి,సోమరాజు శ్రీనివాస్,జెట్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొని సత్కరించారు. మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆర్టీసీ డిపోను సందర్శించిన ప్రముఖులు



నర్సాపురం,మేజర్ న్యూస్: రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పియస్ మునిరత్నం రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యస్ రాజశేఖర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి స్థానిక ఆర్టీసీ డిపోను శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా డిపో మేనేజ్మెంట్‌తో సమావేశమై బస్సుల నిర్వహణ, సిబ్బంది పరిస్థితులు, ప్రయాణికుల సౌకర్యాలపై సమీక్షించారు. అనంతరం ప్రయాణికులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఇటీవల ప్రారంభించిన 'స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం" గురించి అడిగి తెలుసుకొని, ఆ పథకం ద్వారా లభిస్తున్న లాభాలు ప్రజలుకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ రాగూర్, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహరావు (బాబ్జీ), షేక్ హుస్సేన్, వైదాని నాగేశ్వరరావు,నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లిందలపర్రు సొసైటీ చైర్ పర్సన్ రెడ్డి గణేష్ పదవీ స్వీకారం



ఇరగవరం మేజర్ న్యూస్ : ఇల్లిందలపర్రు ప్రాథమిక సహకార పరపతి సంఘం అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఇల్లిందలపర్రు సొసైటీ చైర్ పర్సన్ రెడ్డి గణేష్ అన్నారు. శనివారం సొసైటీ నూతన చైర్ పర్సన్ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెడ్డి గణేష్చైర్ పర్సన్,ఏడిద సత్యనారాయణ, బొర్రా వెంకటేశ్వ రావులు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేసారు.తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారని చెప్పారు. ఇంతటి అభిమానాన్ని కనబర్చిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకి,పార్టీ నాయకులకు,అభిమానులకు,కూటమి నాయకులకు,జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా కృషాస్టమి వేడుకలు



ఇరగవరం,మేజర్ న్యూస్ : శ్రీకృష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో పలు చోట్ల క్రిస్నాష్టమి వేడుకలు నిర్వహించారు.

దాదాపుగా అన్ని గ్రామాల్లో ఆటల పోటీలు,ఉట్టి కార్యక్రమాలు జరిగాయి. క్రిష్ణుడి అలంకరణలో చిన్నారులు అలరించారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలి



కైకలూరు,మేజర్ న్యూస్ : స్థానిక కైకలూరు జాగృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ పానేం కిషోర్ బాబు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కార్గిల్ యుద్ధ సైనికులు జంగం డేవిడ్ రాజు విచ్చేసారు. వారితో పాటు కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ సందర్ల సూరి అందుగల వెంకటరత్నం స్కూల్ డైరెక్టర్ పానేం కిరణ్ కుమార్ పాల్గొన్నారు. కిషోర్ ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేస్తే గాని స్వాతంత్ర్యం వచ్చింది. వారికి మనం రుణపడి ఉండాలి అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ కిషోర్ బాబు డైరెక్టర్ కిరణ్ కుమార్ కలిసి అతిథులుగా వచ్చిన వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. పానేం కిషోర్ బాబుకి, కిరణ్‌కి ఉపాధ్యా యులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యమే హద్దుగా జీవితం కొనసాగించాలి : బోడేపూడి



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: పుట్టుకతోగాని ప్రమాదం వల్లగాని శరీర అవయవ భాగాలను కోల్పోయిన దివ్యాంగులు వివిధ సంస్థలు అందజేయుచున్న కృత్రిమ అవయవాలను వినియోగించుకుని ఆత్మస్థైర్యంతో జీవితాన్ని కొనసాగించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త బోడేపూడి శివ కోటేశ్వరరావు అన్నారు.దిగవంత ఎ.లక్ష్మణరావు జ్ఞాప కార్థం వారి మిత్రులు జి.శ్రీబ్రహ్మయ్య తదితరులు అందజేసిన విరాళముతో మండలంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన బొక్క.సాయిరాం ప్రకాశం జిల్లాకు చెందిన పోకా. ప్రవీణ్ కుమార్, గుంటూరు జిల్లాకు చెందిన చల్లా.శివ శంకరరావు, మచిలీపట్నంకు చెందిన సైనా గోపాలకృష్ణ లకు కృత్రిమ కాళ్ళను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దాతలసహకారంతో హీల్ సంస్థ అందజేయుచున్న హైటెక్ కృత్రిమ కాళ్లు దీర్ఘకాలం మన్నుతాయ న్నారు. హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు 752 కృత్రిమ కాళ్ళను అమర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ నుండి తాడిపనేని రమేష్, యూకెకు చెందిన నీహా, కృత్రిమ అవయవకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కైకలూరు,మేజర్ న్యూస్, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ గావించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని స్థానిక కోరుకొల్లు రోడ్డులో ఉన్నటువంటి జాగృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ పానేం జయ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో విశిష్టంగా ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని వేషధారణలలో ఉన్న చిన్నా రులు ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు,పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# భవిష్యత్తులో విమాన ఇంధనంగా పామాయిల్





**– శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో శుభవార్త చెప్పిన ఎంపీ ,ఎమ్మెల్యే**

**దెందులూరు,మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు దెందులూరు నియోజకవర్గంలోఘనంగా జరిగాయి.ఈవేడుకల్లో భాగంగా దెందులూరు మండలం, చల్ల చింతలపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఎంపీ,ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎంపీ తమ నియోజకవర్గానికి, ఈ రోజు రావటం చాలా సంతోషం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తనకు శ్రీకృష్ణాష్టమి అంటే ఇష్టమని, ఈసారి ఇక్కడ గ్రామస్థులతో కలిసి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం కూడా ఏలూరు నియోజకవర్గంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. గత సంవత్సరంకూడా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నట్లు గుర్తు చేసారు.ఈ సందర్భంగా గిట్టుబాటు ధర కోసం ఇబ్బందులు పడుతున్న పామాయిల్ రైతులకు శుభవార్త చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

విమాన ఇంధనంలో పామాయిల్ కలిపి వాడే విధంగా శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు విజయవంతం అయ్యాయని,వచ్చే 10-12 ఏళ్లలో విమాన ఇంధనంగా పామాయిల్ వాడే పరిస్థితి వస్తే ఆయిల్ పామ్‌రైతుల కష్టాలు తీరిపోతాయని చెప్పారు. అప్పుడు ఆయిల్ పామ్ ధర టన్నుకు 50 వేలకు చేరే అవకాశం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, జనసేన, బీజేపీ నేతలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట కంటే ఎక్కువ మేలు చేసిన సిఎం





**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శేషు**
**– ఘనంగా సర్ధార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు**

**జంగాండ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** మహిళల కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంపై శనివారం జంగాండ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో 200 మంది మహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వాతంత్ర సమరయోధుడు రైతు బాంధవుడు ఉద్యమ నేత అణగారినవర్గాల కోసం తన జీవితాంతం కృషిచేసిన మహానేత సర్ధార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మహిళలు ఎక్కడ నుంచైనా ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తూ నిన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లతో కలిసి వారు కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించడం చాలా ఆనందదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బూస సత్యనారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాగాని రామకృష్ణ, గ్రామ కార్యదర్శి తడికల దావీదు,టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పులపాకుల ప్రసాద్,బలుసు కిరణ్, కొటారు ప్రసాద్,మంగతాయారు, విజయలక్ష్మి, కుమారి 200 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. అనంతరం వారంతా కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# పోస్ట్ మాస్టర్ రామరావు సేవలు అభినందనీయం



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** పోస్ట్ మాస్టర్ విప్పర్తి రామారావు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. పోస్ట్ మాస్టర్‌గా యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు విప్పర్తి రామారావు 44 ఏళ్ళు పనిచేసి ప్రజలకు విశేషసేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా మండలంలోని చించినాడ విప్పర్తివారి పేటలో శనివారం కృతజ్ఞత కూడిక నిర్వహించారు.ఉజ్జీవ ప్రసంగీకులు పాస్టర్ శ్యామ్ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరాడంబరుడు,నిగర్వి రామారావు పోస్ట్ మాస్టర్‌గా తన బాధ్యతలు నెరవేరుస్తూ గత 45సంవత్సరాలుగా సేవలో కొనసాగడం నిజంగా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కరోనాకాలంలో తన భార్య బేబీకి కరోనా సోకిందని,మే 14న తన భార్య చావు బ్రతుకుల మధ్య మిట్టాడుతోందని తెల్లవారితే తమ కుమార్తె పుట్టినరోజనిఆయన పిలిస్తే వెళ్ళిపోదాం బ్రతికుంటే ఆయన సేవ చేద్దామని నిర్ణయించుకున్నామన్నారు. జీవము కలిగిన దేవుడే తమ కుటుంబాన్ని కాపాడారని కన్నీటి సాక్ష్యమిచ్చారు. సిహెచ్ ప్రభాకర్, కె.రమేష్, ఏ ఎల్ సి కౌన్సిల్ మెంబర్ మాణిక్యాలరావు తదితరులు మాట్లాడారు.యేసు కృపా సంఘస్తులు రామారావు,బేబీ దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వీ.జి.రాజు, వీకే. దాస్, సిహెచ్ వి కుమార్, కె. పౌలురాజు, టి.శివాజీ, టి స్టాలిన్, ఎం అహరోను,మురాల సౌదామని, విప్పర్తి సాయిబాబు, విప్పర్తి సువర్ణ, విప్పర్తి బెన్నీ, విప్పర్తి గ్లోరీ,ఎం రత్న ప్రసాద్ ఎం రాజేష్, వి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితం నాశనమే

**– సబ్ ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** చెడు వ్యసనాలైన మద్యం,గంజాయి,డ్రగ్స్ కు బానిసలు అయ్యే వ్యక్తుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందని దానివలన భవిష్యత్‌లో వారి పడే ఇబ్బందులు కష్టాలు ఎలా ఉంటాయి అనే విషయాన్ని సబ్ ఇన్స్పెక్టర్ వి క్రాంతి కుమార్ విద్యార్థులకు వివరించారు. శనివారం బర్రింకలపాడులోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిస అయిన వ్యక్తులు వారు చేసే అక్రమాలు ఎలా ఉంటాయి. అనే వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. అటువంటి మార్గాలను ఎంచుకోవడం వలన సంఘంలో వారు ఎదుర్కొనే పరిస్థితిలపై అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా డ్రగ్స్ ను పరిచయం చేయాలని చూస్తే స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం శక్తి యాప్ ను ప్రవేశపెట్టిందని మొబైల్ ఫోన్స్‌లో వాటిని డౌన్లోడ్ చేసి మహిళల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతం ఆచరించిన గిరిజనలు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** శ్రావణమాసం చాలా విశిష్టతమైనది ఈ మాసంలో వరలక్ష్మీ వ్రతం పూజలు చేసిన భక్తులకుసంపద, సౌభాగ్యం,పాడి పంట, జ్ఞానము, విద్యా వంటివి సంపద కలుగుతాయని పండితులు వేదుల జనార్దన్ రావు పేర్కొన్నారు. జీలుగుమిల్లి మండలం పాతచీమలవారి గూడెం లోని శ్రీ కోదండ రామాలయం నందు గిరిజన స్త్రీలు వరలక్ష్మీ వ్రతం కుంకుమ పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం ఆలయ అర్చకులు తెల్లం వెంకటేశ్వరరావు పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కురుసం శ్రీను, తెల్లం సింగరాజు, వంగా వెంకటలక్ష్మి, పూసం పావని, నారం అరుణ, కురసం సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా 25 తోపుడుబండ్లు పంపిణీ



**తాడేపల్లిగూడెం/పెంటపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విప్ బొలి శెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లి గూడెం పెంటపాడు మండలాల్లోని పలు దేవాలయాల్లో జనసైనికులు కూటమి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవత బలుసులమ్మ తల్లి ఆలయంలో, మారంపల్లి రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు, నందమూరి లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, నవాబు పాలెం భువనేశ్వరీ సమేత చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో పట్టణ అధ్యక్షుడు కాశి, రూరల్ మండలం అధ్యక్షుడు అడప ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోనూ, పట్టణంలోని నిరుపేదలైన తోపుడుబండ్ల వారికి చేయూతనిచ్చే దిశగా బొలిశెట్టి యువసేన ఆధ్వర్యంలో 25 బండ్లను బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పదిమంది పేదవారిని ఆదుకోవాలి అనే సూచన మేరకు బొలిశెట్టి అనుచరులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ప్రకృతి వరప్రసాద పండుగ తీజ్





**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్ :** బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో టీ నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో బంజారాల తీజ్ పండుగ ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ గోరు బంజారా ఆడబిడ్డలకు ప్రకృతి ప్రసాదించిన వరాల పండుగ తీజ్ అని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలు ఈ తీజ్ పండుగను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు.పుట్టినిల్లు కీర్తిని మెట్టినిల్లు ప్రతిష్టను పెంచేలా చిన్నప్పటినుండి ఆడబిడ్డలకు నడవడికను నేర్పే పండుగ తీజ్ అని అన్నారు. జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ జీవితంలో వచ్చే కష్టాలను ఓర్చుకుంటూ,సహనంతో జీవించేలా బతుకు పాఠంను తీజ్ పండుగ నేర్పుతుందని అన్నారు.సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాల తండాల్లో పాడిపంటలు మెండుగా ఉండాలని, సిరిసంపదలు నిండుగా ఉండాలని ఆడపిల్లలు కలలు కంటూ సాత్ భవానీల ఆశీస్సులు కోరుతూ చేసుకునే పండుగ తీజ్ అని అన్నారు. తీజ్ బుట్టలను ఆడపిల్లలు ఎత్తుకొని తీన్మార్ డబ్బులతో, సాంస్కృతిక బంజారా నృత్యాలతో ఊరంతా ఊరేగించుకుంటూ రాళ్ల చెరువులో నిమజ్జనం చేశారు. తీజ్ దీక్ష చేసిన 20 మంది ఆడబిడ్డలకు బంజారా భజరంగీ బేరి కమిటీ నాయకులు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మూడు శ్రీనివాస్ నాయక్,ధరావత్ బంగారయ్య, భూక్యా భిగనాదం,భూక్యా సురేష్, జరభల కృష్ణ లీల, భూక్యా ధనలక్ష్మి, భవాని,లావుడియా సంధ్య,. ఆడబిడ్డలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కృష్ణుడి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి**

**ఆగిరపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి వివిధగ్రామాలలో వెంచివున్న శ్రీ కృష్ణుని గుడి సన్నిధానంలో నిర్వహించిన శ్రీకృష్ణుని జన్మదిన ఏడుకల్లో (నెక్కలం గొల్లగూడెం,ఎస్, ఎ,పేట, ఆగిరిపల్లి, వడ్లమాను) కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారధికి తొలుత వేదపండితులు, అర్చకులు మేల, తాళలతో,పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి,దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. తదనంతరం సంస్కృత కార్యక్రమాలు తిలకించిన మంత్రి శ్రీ మురళీ కృష్ణ కోలాట భజన సంఘము వారిచే చిన్నారులతో కోలాటలు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు కోలాటాలు తిలకించి చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో పూర్వం అందరూ కలిసి మెలిసి కోలాటాలు కర్రసాము పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అందరూ కలిసి మెలిసి అన్నదమ్ములలా ఉండేవారని తద్వారా ఆరోగ్యము, ఆనందము, సంతోషంగా జీవించేవారని అన్నారు. భక్తులకు అన్నప్రసాధాలు వడ్డించి భక్తులకు అభివాదం చేసిన మంత్రి శ్రీ కృష్ణుని కరుణా కటాక్షంతో జిల్లా రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు రాష్ట్రంలో సకాలంలో వర్షాలు



కురిసి తద్వారా రాష్ట్ర రైతాంగం అంతా పాడి పంటలతో వర్ధిల్లాలని అన్నారు.శ్రీ కృష్ణుడు ఎంతో మహిమ గల దైవం అని కోరిన కోర్కెలు వెంటనే చిద్దించునని,శ్రీ కృష్ణుని కరుణా కటాక్షంతో ప్రజలు, రైతులు, గొర్రెలు, మేకలు,ఆవులు, గేదలు, పశు సంపద అంతా దిన దిన అభివృద్ధి చెంది తద్వారా ప్రజలంతా ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షిం చారు.శ్రీ కృష్ణుడి దయతో రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం,అష్టైశ్వర్యాలతో సంతోసధాయ కమైన జీవితం గడపాలని,అలాగే చిన్ని కృష్ణుడి దీవెన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మెండుగా ఉండాలని, తద్వారా మంచి పరిపాలన అందించాలని అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యానికి పెద్ద పీట

**- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ఆసరా**
**- 51 మందికి రూ. 25.96 లక్షలు అందించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి**



**తణుకు మేజర్ న్యూస్ :** సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక భారం లేకుండా చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు కేటాయించి వారి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు నియోజకవర్గంలోని 52 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా శనివారం సంబంధిత బాధిత కుటుంబాలకు రూ. 25.96 లక్షలు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వారా అందుతున్న సేవలతోపాటు ఆర్థికంగా వెనుకబడి వారి సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి ఆసరా నిలవాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు తణుకు నియోజకవర్గంలో రూ.3.32 కోట్లు మేర సీఎం రిలీఫ్ ద్వారా లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. వైద్యంతోపాటు విద్య, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రజలందరికీ సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో ముందుకు వెళు తోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి అరకొరగానే నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే దాదాపు రూ. 500 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ రాష్ట్రంలో అందజేసినట్లు చెప్పారు.

## పేదలకు నిత్యవసరాలు పంపిణీ చేసిన లూసీ చారిటబుల్ ట్రస్ట్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపిక చేసిన పేదలకు లూసీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిత్య అవసరాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లూసి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మామిడి శెట్టి యెషయా,విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారిని ఆదుకునేందుకు ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బియ్యం, మంచు నూనె, కందిపప్పు తదితర నిత్యవసర సరుకులు అందజేసినట్లు తెలిపారు.యర్రం వెంకటేశ్వరరావు కు, సైకిల్ వర్క్ షాపు నడుపు కోవడానికి 20వేలు రూపాయలు ఆర్థిక సహాయంతో షెడ్ వేయించి ప్రారంభించారు. సుమారు 50వేలు రూపాయల ఖరీదు చేసే సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యం ప్రశాంతి,భవ్య, డైరెక్టర్స్ రాజేష్, కట్టా సుధాకర్,విజయ్ కుమార్, పలువురు క్రైస్తవ సేవకులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా చిట్టి బొమ్మ కొండలరావు ఎన్నిక



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** సిఐటియు మండల కన్వీనర్‌గా చిట్టి బొమ్మ కొండల రావు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి మడిమి దుర్గారావు తెలిపారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ సిఐటియు ఆరవ మండల మహాసభ శనివారం ఉత్సాహవంతంగా మండల కేంద్రంలో జరిగిందని ఈ మహాసభలో గత మూడు సంవత్సరములుగా చేసిన పోరాటాలు సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ నిర్మించటం రానున్న కాలంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు ఎలా చేయాలి కార్మిక వ్యతిరేక విధానాలను ఎలా తిప్పి కొట్టాలి అనే దానిమీద ప్రధాన చర్చ జరిగిందని తెలిపారు.ఈ మహాసభలో 13 మంది నూతన కమిటీని ఎన్నుకొన్నారు కన్వీనర్ గా మూడోసారి చిట్టి బొమ్మ కొండలరావుని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా ఉర్ల నాగమణి, జక్కుల రాజశేఖర్, షేక్ మస్తాన్, యం మంగ, పి రమణ ను ఎన్నుకున్నారు. ఎనిమిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## గంజాయి సేవించినా, అమ్మినా కఠిన చర్యలు


**- గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు**



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు రూరల్ సీఐ,వి.రవికుమార్ ఆధ్వర్యంలో మండవల్లి,పోలీస్ స్టేషన్ పరిధిలోని పెరికే గూడెం గ్రామంలో డ్రగ్స్ వద్దుబ్రో అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండవల్లి ఎస్ఐ వి రామచంద్ర రావు మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఎవరూ బానిసలు కావద్దని సూచించారు. గంజాయి సేవించిన, అమ్మిన,తీసుకున్న, రహస్యంగా చెట్టు పెంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుని పడతాయని హెచ్చరించారు. గంజాయి సేవించినట్లయితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని,మనిషి సహనం కోల్పోయి విచక్షణ రహితంగా ప్రవర్తిస్తాడని తెలిపారు. మీ చుట్టుపక్కల గంజాయిని గూర్చిన ఏమైనా సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1972, 112 కాల్‌కి తెలియచేయాల్సిందిగా కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పట్ల వారు ఏం చేస్తున్నారు, అని నిశితంగా పరిశీలించాలని తెలిపారు.

# మెగాస్టార్ జన్మదిన వేడుకలో మొక్కలు నాటిన విప్ నాయకర్





**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారంమండలంలోని చిట్టవరం గ్రామంలో స్థానిక అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో జరిగిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ అభిమానులు గత కొన్ని సంవత్సరాలగా చిరంజీవి పుట్టినరోజు వారం రోజులపాటు పలు సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, పోలిశెట్టి బాబి, పైడికొండ కృష్ణ, గ్రంధి శ్రీను, చేన్నంశెట్టి నాగు, జడ్డు సత్తిబాబు, అడ్డాల బాబి, మద్దుల రమేష్, కేసరి రంగారావు, నాయకులు రేవు ప్రభుదాసు, జక్కంపూడి బాబ్జి, కొప్పిరెడ్డి నాగు, నడిపూడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేసిన విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ చెక్కులను అందించారు. గొంది గ్రామానికి చెందిననల్లి శాంతకుమారికి రూ 56,250చిట్టవరానికి చెందిన జక్కంపూడి నాగ వెంకట సీతామహాలక్ష్మి కి రూ. 1,62వేలు చిన మామిడిపల్లికి చెందిన జవదాల సుగుణరాజ్యంకి రూ 30,000 పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన ఆకు మహంతి మణికంఠకి రూ. 19,840 మొత్తం రూ 2,48,250 అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 18న డిఆర్ సి సమావేశం

**– జిల్లా అభివృద్ధిపై ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల సమీక్ష**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈనెల 18వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి,పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ జిల్లా అధికారులు పాల్గొంటారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ రాజ్, అర్ అండ్ బి, ఆర్డబ్ల్యూ ఎస్ పెండింగ్ పనులు,గ్యాప్ అనాలిసిస్ రిపోర్ట్,యం.ఎస్.యం.ఈ పార్కు లు,పౌరసరఫరాలు, స్త్రీ శక్తి పథకం, గోదావరి వరద రిలీఫ్ ఆపరేషన్స్ తదితర అంశాలపై సమీక్షిస్తారు.

## చిన్నతాడేపల్లిలో ఎమ్మెల్యే బొలిశెట్టి జన్మదినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లిలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు ఎమ్మెల్యే బొలిశెట్టికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు మొక్కలు అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిటకన శ్రీనివాస్ అత్తింటి తాతయ్య,గ్రామ టిడిపి అధ్యక్షుడు నందమూరి రవితేజ, నాయకులు గన్నమని అనిల్, కొండేటి నాగేశ్వరరావు, పరిమి సత్యనారాయణ, నందమూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా దుస్తులు పంపిణీ,అన్నదానం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణం రేలంగి చిత్రమందిర్ సెంటర్ గొర్రెల సూరన్న కాంప్లెక్స్ నందు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు బట్టలు పంపిణీ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ఎరుబండి సతీష్, 19వ, 18వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్‌లు బోజంకి శ్రీనివాస్, బేతిరెడ్డి వెంకట ఉదయ భాస్కర్ రెడ్డి, 17వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ పాల గణేష్ రిక్షా కార్మికులకు బట్టలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దుడే నాగరాజు,అత్తిలి రామారావు, యడ్ల లక్ష్మణరావు, పట్టపు నాగశ్రీను, మందపల్లి నాగు, బొబ్బిలి నరేష్, రామకృష్ణ రెడ్డి, గొర్రెల ఉపేంద్ర, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొలిశెట్టి జన్మదిన వేడుకలలో పలు సేవా కార్యక్రమాలు



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పెంటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చామన హనుమంతరావు కుమారుడు చామన శేషు వారి తల్లి జ్ఞాపకార్థం ఈరోజు పెంటపాడు ప్రభుత్వ హాస్పిటల్‌లో సుమారు 40వేల విలువ గల ఎయిర్ కండిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు చామన సురేష్,జిల్లా జనసేన కార్యదర్శి కొనకళ్ళ హరనాథ్,ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, పట్టణ అధ్యక్షులు వర్ధనపల్లి కాశీ, మాజీ కౌన్సిలర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన కల్పించిన న్యాయవాది శ్రీ పావని



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహన్ని న్యాయవాది శ్రీ పావని సందర్శించి వసతి గృహం లోని బాలలకు బాలల హక్కులు మరియు చట్టాల పైన అవగాహన కలిగించారు. గర్భస్థ శిశువు నుండే పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతమైన బిడ్డగా జన్మించే హక్కు హక్కుని చట్టాలు కల్పించాయని,విద్యా హక్కు, జీవించే హక్కు,వాక్ స్వాతంత్ర హక్కు మొదలైన హక్కులను పౌరులకు అందించిందని,

ఈ హక్కులను ఉపయోగించుకుని నేటి బాలలు ఉత్తమ పౌరులుగా తనకు తాను తీర్చిదిద్దు కొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తదనంతరం బాలలకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలిచిన బాలలకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజపేయికి నివాళులర్పించిన బిజెపి నాయకులు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాన స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి 7వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యములో చిన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న కార్యాలములో బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దువ్వా శ్రీను, నరిసే సోమేశ్వరరావు, గట్టిం సింధు, మాణిక్యాలరావు లు మాట్లాడుతూ వాజపేయి పరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి జరిగిందని స్వర్ణ చతుర్భుజ పేరున రోడ్లు నిర్మాణం చెయ్యడం అణు పరీక్షలు ద్వారా దేశ భద్రతకు చర్యలు తీసుకోవడం పేదప్రజలకు అంత్యోదయ అన్నపూర్ణ పథకం ద్వారా 35 కేజీల బియ్యం ఇవ్వడాన్ని వారు గుర్తు చేశారు. వాజపేయి 3 సార్లు ప్రధానిగా చేసి అత్యుత్తమ ప్రధాని గా పేరు తెచ్చుకున్నారని చెప్పారు

ఈ కార్యక్రమములో కంచుమర్తి నాగేశ్వరరావు, రామగాని సత్యనారాయణ చిట్యాల రాంబాబు, మారిశెట్టి నరసింహ మూర్తి, భీమవరపు వెంకటేశ్వరరావు యెన్నింటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, చెరుకూరి గంగాధరరావు, దొంతకుర్తి శ్రీనివాసరావు, బెనర్జీ, తదితరులు పాలుగొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





**– ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి,**
**ఆర్టీసి చైర్మన్ అప్పల నాయుడు,ఎస్ఎంఆర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్ఫూర్తివంతమైన సేవల్ని ఆదర్శవంతంగా ముందుకు తీసుకెళ్ళడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న సేవావారోత్సవాల్లో భాగంగా ఏలూరు మాదేపల్లి రోడ్డులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. దీనిలో భాగంగా ప్రేమాలయంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుతో కలసి వృద్ధులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఆగష్ట్ 22వ తేదీన జరగనున్న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను వారంరోజుల పాటూ నిర్వహించాలనే ఆలోచన చేయడంతో పాటూ అవసరార్ధులకు సాయమందించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మెగా అభిమానులు ఎప్పుడు ముందుంటారని ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, జనసేన నాయకులు, ఎన్ గ్రూప్స్ అధినేత నారా శేషు, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారం అను,అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణ, సభ్యులు పి.జగన్, సురేష్ మాస్టర్, ఇ.పవన్, దేవరపల్లి పెదబాబు,కట్టా ఆది,కోమాకుల శీను (పూల శ్రీను) ,శానం ఉదయ్ సాయి, దేవా బత్తుల అరవింద్, పందు నాయుడు, తుంపాల ఫణి,రామిశెట్టి కళ్యాణ్, జనసేన నాయకులు సరిది రాజేష్,ఎట్రించి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు..

## ఆటలు తోనే మానసిక ఉల్లాసం - శారీరక ధారుఢ్యం

**– మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు**



**ఉండి,మేజర్ న్యూస్** ఆటలతోనే మానసిక ఉల్లాసాన్ని శారీరిక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చునని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఉండి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉండి కలిదిండి అబ్బాయి రాజు జన్మభూమి పార్కు నందు బ్యాట్మెంటన్ హబ్ ఇండోర్ కోర్టు నందు ఆగస్టు15 ఇంటర్నల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ గా కరిమేరక శివతేజ్ కొండ్రోతు స్వామి గెలవగా రన్నర్స్ మాదే ఏసు పెద్దిరెడ్డి భరత్ చంద్ర గెలుపొందారు విజేతలకు ఉండి ఎస్సై మహమ్మద్ నాశీ రుల్లా మరియు ఉండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరిమేరక నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మానసిక ఉల్లాసానికి శారీరిక దారుణ్యానికి గేమ్స్ ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు నేటి యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి షటిల్ బ్యాట్మెంట్ వాలీబాల్ క్రికెట్ టెన్నిస్ మొదలుకు ఆటలపై దృష్టి సారించాలని యువతకు వారు సూచించారు.

## పోటీ ప్రపంచానికి ధీటుగా ఎస్వికెపి డిగ్రీ కళాశాల



పెనుగొండ,మేజర్ న్యూస్: స్థానిక ఎస్వికెపి అండ్ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షతన 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి, విద్యార్థుల భవి ష్యత్తు ప్రణాళిక,యాజమాన్యం కృషి, అధ్యాపకుల పాత్ర వంటి వివిధ అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అనంతరం కళాశాల పాలక వర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు,యాజమాన్యం, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, మరియు కళాశాలలోని అన్ని విభాగాలు కలసికట్టుగా పనిచేసి కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సెక్రెటరీ కరెస్పాండెట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీకి తట్టుకునేలా విద్యార్థులను తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల గవర్నమెంట్ బాడీ సభ్యులు, జనరల్ బాడీ సభ్యులు, ఎన్ ఎస్ ఎస్ అధికార్లు, ఎన్‌సిసి అధికారులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పీడిత ప్రజల అభ్యున్నతి కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న





ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పీడిత ప్రజల అభ్యున్నతి కృషివలుడు సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని వక్తలు పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ముదినేపల్లి బస్సాండ్ వద్ద,గురజ రోడ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్దార్ గౌతు లచ్చన్న ఐదు సార్లు శాసనసభ్యునిగా, ఒక విడత ఎమ్మెల్సీ , మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలందించారని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు,దావు నాగరాజు, జనసేన మండలాధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు,బొర్ర శేషుబాబు ,జోగి సురేష్,ఈడే సుధాకర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,సత్యవోలు నాగలక్ష్మి,కొల్లిపర నాగరాజు,వత్తిమిల్లి ప్రసాద్, మొవ్వ పనేంద్ర పాల్గొన్నారు. ముదినేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు,కార్యదర్శి వై శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని పి అంకంపాలెం శ్రీ కోదండరామ ఆలయంలో వేంచేసియున్న శ్రీకృష్ణ మందిరంలో ఉదయం నుండి శ్రీకృష్ణుడికి భక్తులు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో రుక్మిని సత్యభామ సమేత శ్రీ కృష్ణ భగవానుడి కళ్యాణ మహోత్సవం జరిపించారు. జగద్గురు శ్రీకృష్ణుడు అందరికీ ఆదర్శప్రాయుడు ఎంపీటీసీ నాలి శ్రీను యాదవ్ పేర్కొన్నారు. నాలి శ్రీనివాస్ యాదవ్ దంపతులు శ్రీకృష్ణుని కళ్యాణం జరిపించారు. అనంతరం ఆలయం ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపిటిసి నాలి శ్రీను యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతం,ఆయన గీతా సారం ప్రపంచానికి ఆదర్శనీయం, అనుసరణీయం అన్నారు. ప్రపంచానికి సత్యం, ధర్మం బోధించిన మహా పురుషుడు శ్రీకృష్ణుడు అని కొనియాడారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను సేకరించారు. అలాగే వంకవర్గడం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. జీలుగుమిల్లిలోని ఎస్సీ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు సారధ్యంలో సీనియర్ వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మల సెంటర్ నందు గల జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు లెక్క చేయక పోరాడి అసువులు బాసారని, వారి త్యాగ ఫలం అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, కుమార దత్తాత్రేయ వర్మ, చెల్లెమ్ ఆనంద ప్రకాష్, మహిళా నాయకురాలు మద్ద చంద్రకళ, కండవల్లి వాసు, పాలపర్తి కృప నాథ్,బోనం బుల్లి వెంకన్న, రేలంగి శ్రీనివాసరావు, వీర శ్రీనివాసరావు, ఉచ్చుల స్టాలిన్, కొర్రపాటి వీరాస్వామి, సాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు,

## మొదటి స్థానానికి చేరుకోనున్న భారత్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక త్సవతపల్లి వారి వీధిలో అటల్ బిహారి వాజపేయ్ శక్తి కేంద్రం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ,జాతీయ పతాకాన్ని బిజెపి నేతలు ఉన్నమట్ల కబర్ధి , రావూరి సుధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధ,కబర్ది మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం విశ్వగూరు స్తాయికి ఎదిగింది అన్నారు.రానున్న కాలంలో అభివృద్ధిలో భారత దేశం మొదటి స్థననికి చేరుకుంటూదన్నారుఈ కార్యక్రమ ంలో పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్, వేరుకొండ దుర్గాప్రసాద్, పడవల ఉమశ్రీను, మల్లవోలు సురేష్ , జక్కంపూడి కుమార్, చెరుకూరి శ్రీనివాసరావు ,గవర పవన్ నాయుడు,నాళం బాబీ ,వినుకొండ శేషాద్రి,చేగొండి బాబీ, ఎడ్ల జగన్నాధ రావు,మహిళా మోర్చా శ్యామల గౌరీ, నాగలక్ష్మి తదితరులు పాలోన్నారు,

# న్యాయవాదులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**– ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నేత,మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్**




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** అలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం శనివారం పి.పి. లక్ష్మి అధ్యక్షతన తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 వేల మంది న్యాయవాదులు ఉన్నారని, వారు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వము ఎన్నికల ముందు న్యాయవాదులకు మ్యాచింగ్ గ్రాంట్ ను మృతి చెందిన న్యాయవాది ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసిందని అన్నారు . రాష్ట్రంలో 1275 మంది న్యాయవాదులు మృతి చెంది ఉంటే 103 మందికి మాత్రమే ఇచ్చిందని ఆయన మిగిలిన వారికి ఇవ్వకపోవడం వల్ల మృతి చెందిన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని అన్నారు. న్యాయవాదులపై దాడులు, హత్యలు జరుగున్నాయి. న్యాయవాది వృత్తి పట్ల నేడు ఎక్కువమంది ఆకర్షితులై న్యాయవాది విద్యను అభ్యసిస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6,300 మంది కొత్త న్యాయవాదులు పేర్లను నమోదు చేసుకుని ఉన్నారని అటువంటి న్యాయవాదులకు స్టైఫెండ్ ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో జూనియర్ న్యాయవాదులకు లానేస్తము రూ.5000 గత 15 నెలల నుండి ఇవ్వడం లేదని వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని రాజగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

కొంతమంది న్యాయవాదులు అనారోగ్యాలకు గురవుతున్నారని వాళ్లకు ప్రభుత్వం మెడికల్ ఇన్సూరెన్స్ 15 లక్షలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కౌరు వెంకటేశ్వర్లు కామన మునిస్వామిగెద్ద విజయభాస్కర్ యడవల్లి మణికంఠ తేజ డి రాజారావు తదితరులు మాట్లాడినారు.


# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీ మహేష్,ఎమ్మెల్యే చంటి ప్రత్యేక పూజలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పట్టణం ఏటిగట్టులోని యాదవ సంఘం భవన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. యాదవ సంఘం సభ్యులు ఎంపీ కి ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణునికీ ఎంపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికి సౌభాగ్యం, ఆనందం, ఆరోగ్యం, విజయాలు కలగాలని కోరుకుంటూ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు తీసుకోని శ్రీకృష్ణాష్టమి వేడుకలనుఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ప్రారంభించడం జరిగింది. చిన్నారులు, మహిళలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కృష్ణాష్టమి అంటే తనకు ఎంతో ఇష్టమని, చిన్నప్పటి నుంచి తాను కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనేవాడినని, ఆ శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులతో అందరూ ఆనందంగా, క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని ఎంపీ చెప్పారు.

# ప్రజాసేవలో అంకితభావం కలిగిన నేత బొలిశెట్టి

**– పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ అప్పల నాయుడు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవను జీవిత లక్ష్యంగా చేసుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ దీర్ఘాయుష్మంతులై ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోకి వచ్చిన రోజునుంచే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో, ప్రజలకు అండగా నిలవడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత శాసనసభలోనూ, శాసనసభ వెలుపలనూ ప్రజల సమస్యలను ధైర్యంగా ప్రతిపాదించారని గుర్తుచేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, సామాజిక సౌహార్ద్రాన్ని కాపాడుకోవడం,అభివృద్ధి పనులకు పునాదులు వేయడం వంటి అంశాల్లో బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కృషి ప్రశంసనీయమని రెడ్డి అప్పల నాయుడు అభిప్రాయపడ్డారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు అందని స్త్రీ శక్తి పథకం : సిపిఐ




కుకునూర్,మేజర్ న్యూస్: విలీన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాలకు చెందిన మహిళలకు స్త్రీ శక్తి పథకం వర్తింపజేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య కోరారు.రాష్ట్ర విభజన తరువాత పోలవరం ప్రాజెక్టు ముంపు సాకుతో ఇక్కడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఈ.పథకం ద్వారా ఐదు బస్సు సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినా విలీన మండలాలకు ఆ పథకం వర్తించకపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు.

అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలకు నోచుకోక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల, సహాయ కార్యదర్శి కురాకుల. బాబురావు,మండల కార్యవర్గ సభ్యులు మైసాక్షి.వెంకటా చారి,పల్లెల.భిక్షం తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ సమస్యపై సిఎండితో పరిష్కరించిన 'డిప్యూటీ స్పీకర్ '

**– 'రఘురామకృష్ణరాజు'కు ధన్యవాదాలు తెలిపిన ఆక్వా రైతులు**



**ఉండి,మేజర్ న్యూస్ :** ఆక్వా రైతుల విద్యుత్ సమస్యలపై డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే, కనుమూరి రఘురామ కృష్ణరాజుతో పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు వివరించారు. శనివారం ఆక్వా రైతుల ప్రతినిధులు సమావేశమయ్యారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కువగా తలెత్తే సిటిబిటి (కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ అండ్ బ్రేకర్ టెస్టింగ్) సమస్యలు చర్చనీయాంశ మయ్యాయి. ప్రస్తుతానికి జిల్లా వ్యాప్తంగా ఒక్క విజిలెన్స్ ఎఇ పరిధి లోనే సిటిబిటి అజమాయిషీ ఉండటం ఏదైనా సమస్య తలెత్తినప్పుడు రైతులు 4–5 రోజులు విద్యుత్ అంతరాయం ఎదుర్కొని, డీజిల్ పై అధిక వ్యయం చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని రైతులు రఘురామకృష్ణరాజుకు వివరించారు.రైతుల అభ్యర్థన మేరకు ప్రతి ఎడిఇ పరిధిలోకి సిటిబిటి ను తీసుకువచి ట్రాన్స్‌ఫార్మర్ స్టోర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రఘురామ కృష్ణరాజు వెంటనే విద్యుత్ శాఖ పిఎండికి తెలియజేశారు. దీనిపై సిఎండి కూడా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆక్వా రైతుల సమస్యను విన్న వెంటనే స్పందించి, పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించి నందుకు ఆక్వా రైతాంగం తరపున రఘు రామకృష్ణరాజుకి రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన చిన్న వెంకన్న ఆలయం



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయం భక్తలతో కిటకిటలాడింది. అఖిలాండకోటి బ్రహ్మోండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో వేకువజాము నుండి భక్తులు క్యూ లైన్ లో క్యూలు కట్టారు.శేషాచల కొండ భక్తుల వాహనాలతో కిక్కిరిసింది. కేశఖండన క్యూలైన్లు,టికెట్ కౌంటర్లు,దర్శనం క్యూలైన్లు, అనిమేట్ కళ్యాణమండపం ఆవరణ,ప్రసాదం కౌంటర్లు, నిత్యా అన్నదాన సదనము భక్తులతో పోటెత్తాయి. సుమారు 15వేల మంది భక్తులు స్వామివారిని దర్శించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.ఆలయ అధికారులు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఆలయ ఈ ఓ ఎన్ వి సత్యనారాయణమూర్తి అన్ని విభాగాలలో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నాగిరెడ్డిగూడెం గురుకుల విద్యార్థిని ఎంపిక



చింతలపూడి,మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి ఆర్టిస్టిక్ యోగా పోటీలకు నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాల 9వ తలగతి విద్యార్థిని ఎస్ జాస్మిత ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. హేమలత తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా హేమలత మాట్లాడుతూ ఈనెల 10న ఏలూరు లోని ఓల్డేజ్ హోమ్ లో జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఆర్టిస్టిక్ యోగా పోటీల్లో ఎస్ జాస్మిత ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించిందని ఆమెను ఈనెల 22న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అధికారులు ఎంపిక చేశారని తెలిపారు.

అదేవిధంగా మరోవిద్యార్థిని అమలారాణి ట్రెడిషనల్ జూనియర్ స్తాయి యోగా పోటీలలో మూడోస్తానంలో నిలిచి మెడల్ సాధించిందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా గెలుపొందాలని ఆకాంక్షించారు.యోగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను వారికి తర్ఫీదు ఇచ్చిన పిఇటి బాలభారతిని ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ సభ్యులు అభినందించారు. వారిని అబినందించిన వారిలో ఎటిపి శ్రీదివ్య, బాలభారతి, ఎస్ఎంసి ఛైర్మన్ నాగరాజు, సభ్యులు లలిత, లక్ష్మీనారాయణ, పరమేష్, నాగరాణి, లావణ్య, ప్రశాంతి, నాగేశ్వరి, శిరీష, సతీష్ ఉన్నారు.